జయసంవత్సరాదిన
శ్రీరాజాగాడె
నారాయణ
గజపతిరాయనింగారు
C. I. E.
వారిమహాలులో జరిగించిన
సంకీర్తనానంతరమందు
చేసిన
ఉపన్యాసము.

1894

Arsha Press, Vizagapatam.

Publisher Sreeparavastu Sreenivasa
Jagannadhaswamy
Ayyavaralugaru.

Printer D Guranna.

OF THE

ఓం

జయసంవత్సరాదిని
శ్రీరాజాగొడే
నారాయణగజపతిరాయసింగారు C. I. E.
వారిమహలులో
సంవత్సరాదియందు జరిగించిన
సంకీర్తనానంతరమందు చేసిన
ఉపన్యాసము.

ఏకస్య తస్యైవోపాసనయా పారత్రి
క మైహికంచ శుభం భవతి-

ఏకస్య= ఒకరుడైన, తస్యైవ= వానియొ
కరుడె, ఉపాసనయా= ఉపాసన చేత,
పారత్రికమ్= పరలోకసంబంధము కలది
యు, ఐహికంచ= ఇహలోకసంబంధము
కలదియును, శుభమ్=శుభమైనది, భవతి=
అగుచున్నది.

ఆనుశాసనికము.

తమేవ చార్చయ న్నిత్యం
భక్త్యా పురుష మవ్యయమ్।
ధ్యాయన్ స్తువన్ నమస్యంశ్చ
యజమాన స్తమేవచ॥
లోకాధ్యక్షం స్తువ న్నిత్యం
సర్వదుఃఖాతిగో భవేత్

అవ్యయమ్—నాశము లేనివాఁడును, నిత్యమ్—ఎల్లప్పుడు నుండువాఁడును, లోకాధ్యక్షమ్— లోకముల కధిపతియునగు, తమేవ—వానినే, భక్త్యా=భక్తిచేత, అర్చయన్=అర్చించుచున్నవాఁడై, ధ్యాయన్=ధ్యానము సేయుచున్నవాఁడై, స్తువన్= స్తోత్రము చేయుచున్నవాఁడై, నమస్యన్= నమస్కారము సేయుచున్నవాఁడై, యజమానః—పూజించుచున్నవాఁడై, సర్వదుఃఖాతిగః—అన్నిదుఃఖములంగడచినవాఁడు, భవే

త్ — అగును.

భగవంతునియందు మనకున్న బాధ్యతను ఇప్పుడు కొంచెము ఆలోచించుదము-

సమస్తసృష్టిజాల పదార్థములయొక్క అనుభవమునిమిత్తము మన కింద్రియము లిచ్చినవాఁడును, మనస్సును బుద్ధియును ఇచ్చినవాఁడును, వీనిని యుక్తముగా ప్రవర్తింపఁజేసికొనుటకు మనకు వివేకముగూడ నిచ్చినవాఁడును భగవంతుఁడే కదా- వానివిషయమై మన కెంతబాధ్యత యుండవలసినది?

ఇదిమనోజ్ఞానమువల్ల తెలియుటయే కాక శాస్త్రమువల్లకూడ తెలియఁబడుచున్నది.

తస్మిన్ప్రీతిస్తస్య ప్రియకార్య సాధనం

చ తదుపాసనమేవ.

తస్మిన్=అతనియందలి, ప్రీతిః=ప్రేమయు
ను, తస్య=ఆతనియొక్క, ప్రియకార్య
సాధనంచ=ప్రియమైన కార్యమును చే
యుటయును, తదుపాసనమేవ=వానియొ
క్క ఉపాసన చేయుటయె.

భగవద్గీతలు.

మయ్యావేశ్య మనో యే మాం
నిత్యయుక్తా ఉపాసతే।
శ్రద్ధయా పరయోపేతా
స్తే మే యుక్తతమా మతాః॥

యే మయి మనః ఆవేశ్య= ఎవ్వారలు
నాయందు మనస్సును ఉంచి, నిత్యయు
క్తాః పరయా శ్రద్ధయా ఉపేతాశ్చ స
న్తః= ఎల్లప్పుడును సావధానముగా ప్ర
వర్తించుచున్నవారును గొప్ప శ్రద్ధతోఁ
గూడినవారునగుచు, మామ్ఉపాసతే=న

న్న ఉపాసించుచున్నారో, తే మే యుక్తతమాః మతాః= వారు నాకు యుక్తతములుగా సమ్మతులు.

ప్రీతికరములయిన కార్యములను సాధించుటయె అతని ఉపాసనమని పైవాక్యములో చెప్పఁబడియున్నది.

నాయందు మనస్సును ఉంచి ఎవ్వరు సదా ప్రవర్తించుచున్న వారో వారు నాకు యుక్తతములు అని గీతలలో చెప్పఁబడియున్నది.

సమస్తసృష్టిజాలమును చేసిన భగవంతుని చేత సృజింపఁబడ్డ మనుష్యుఁడు జ్ఞాన మివ్వబడ్డవాఁడు గనుక, సృష్టిలో ఒకరికొకరు తోడుపడుటయును, అన్నిప్రాణులకును మనుష్యుఁడు సహాయము చేయుటయును, అతనికి ప్రియకార్యసాధనమని

ఆలోచించుదము-

లోకవ్యాపారమును త్యజించి కేవలము భగవంతునియెడలనే సదా ప్రవర్తింపుచుండినవారలే మనుష్యులకు ముఖ్యసహాయము చేయుచు వచ్చినారు గదా-

ఋషులవల్లనేకదా మనుష్యునకు తత్త్వజ్ఞానంబును ధర్మాచరణోపదేశంబును మొదటినుండి కలిగినది-

పూర్వాచార్యులని ప్రసిద్ధులయినవారు గూడ మనుష్యునకు తత్త్వజ్ఞానము కలుగుటకు సిద్ధాంతములు ఏర్పఱచియున్నవారు గదా-

మఱియును శ్రీశంకరాచార్యులవారి వల్లనేమి శ్రీ రామానుజాచార్యులవారివల్లనేమి శ్రీమధ్వాచార్యులవారివల్లనేమి స్థాపింపఁబడిన అద్వైతవిశిష్టాద్వైత ద్వైతసిద్ధాంతములయొక్క జ్ఞానములవల్ల వ

ర్తమానములో హిందువులు ప్రవర్తింపు చున్నారుగదా-

ఇవియును అతని ప్రియకార్య సాధనములేగదా-

ఇఁక లౌకికులనుగురించిఆలోచింతము- మనకు భగవంతుడు ఇంద్రియముల నిచ్చి వివేకమునుగూడనిచ్చియున్నాడు.

కఠోపనిషత్తు

యస్తు విజ్ఞానవాన్ భవతి
యుక్తేన మనసా సదా।
తస్యేంద్రియాణి వశ్యాని
సదశ్వా ఇవ సారథేః॥

యస్తు= ఎవ్వఁడు, విజ్ఞానవాన్= వివేకియును, సదా= ఎల్లప్పుడును, యుక్తేన మనసా= యుక్తమైన మనస్సుతోఁగూడుకొనినవాడును, భవతి=అగుచున్నాడో, తస్య= వానియొక్క, ఇంద్రియాణి= ఇం

ద్రియములు, సారథేః= రథికుని యొక్క, సదశ్వాఇవ=మంచిగుఱ్ఱములవలె, వశ్యాని= స్వాధీనములగునవి, భవంతి= అగుచున్నవి-

---

ఇంద్రియములు స్వాధీనములగుటవల్ల ఏమికలుగుచున్నది? ధర్మాచరణమే కదా-

సమస్తమతములును ధర్మాచరణమునుగురించి యొక్కవిధముగానే చెప్పుచున్నవిగదా-

---

౧ హిందూశాస్త్రము

---

౧ తైత్తిరీయోపనిషత్తు.

సత్యాన్న ప్రమదితవ్యమ్। ధర్మాన్నప్రమదితవ్యమ్। కుశలాన్నప్రమదితవ్యమ్।

౨ ప్రశ్నోపనిషత్తు-

సత్యం వద। సమూలోవా ఏషపరిశుష్యతి

యోనృత మభివదతి॥

౩ తైత్తిరీయోపనిషత్తు-

ధర్మంచర। ధర్మాత్పరంనాస్తి। ధర్మ
స్సర్వేషాం భూతానాం మధు।

౪ మనుః

ధృతిః క్షమా దమోస్తేయం
శౌచ మింద్రియనిగ్రహః।
ధీ ర్విద్యా సత్య మక్రోధో
దశకం ధర్మలక్షణమ్॥

౫ భారతము- శాంతి॥

అక్రోధ స్సత్యవచనం
సంవిభాగః క్షమా తథా।
ప్రజన స్స్వేషు దారేషు
శౌచ మద్రోహ ఏవచ॥
ఆర్జవం భృత్యభరణం
నవైతే సార్వవర్ణికాః।

౬ వరాహపురాణము

అహింసా సత్య మస్తేయం
బ్రహ్మచర్యం ప్రకీర్తితమ్।
ఏతాని మానసా న్యాహు
ర్వ్రతానితు ధరా ధరే

---

౪ బౌద్ధశాస్త్రము

---

౧ శాక్యబుద్ధుఁడు చెప్పినది।

ప్రాణహరణము- వ్యభిచారము-అబద్ధమాడుట- ఒకరి వస్తువును కాంక్షించుట- అసూయ- ఇవిపరిహరించ తగినవి-

స్వీకరించ తగిన వేమనఁగా- ధర్మము చేయుట- సౌలభ్యము- దయ- అన్యులను తనవలె చూచుకొనుట, ఇవి స్వీకరించ తగినవి-

౨ ఋషభస్వామియనెడు

జైనఋషి చెప్పినది.

పరిశిష్టపర్వము.

ప్రభవస్వా మ్యథాచఖ్యా
వహింసా ధర్మ ఆదిమః।
చింతనీయ శ్శుభోదరోక్ష
యథాత్మని తథా పరే॥

3 చీనాదేశపు కాంఫిస్ ట్యుయస్
అను ఋషి చెప్పినది.

తల్లిదండ్రులయందు భక్తియుంచుము. అనుజన్ములయందు ప్రేమ యుంచుము. ఋజుమార్గముగా నుండుము. నీకున్నది ఎక్కువగా సమర్పించుము. అన్యులయొక్క దుష్కార్యమును బయటఁబెట్టకుము. నీయొక్క ఆధిక్యమును గురించి యెంచకుము. అన్యులయొక్క బాగునుగురించి సంతోషించుము. లోకులకు వచ్చెడి ఆపదలనుగురించి కనికరించుము. అనఁగా సహాయము చేయుము. పురుగులకు సయితము,

ల్లకుసయితము, చినచిన్న మొక్కలకుసయితము, ఏవిధమైన హానిని చేయకుము-

౩ జంద్ అవస్త అనెడు
పారసీ శాస్త్రములో చెప్పినది.

౧ శుచిగానుండుటను నేర్చికొనుము- యోగ్యప్రశంసకు తగిన ట్లుండుము- మనస్సున మంచి తలంపులు తలంచుము- వాక్కులు శుభముగా పలుకుము- కార్యములు శుభముగా జేయుము- చెడుతలంపులను పోగొట్టివేసికొనుము- చెడ్డమాటలను తగ్గించివేయుము- దుష్టకార్యములను దగ్ధము చేయుము-

౨ ఎవరైతే బీదవాండ్రను భోజనపదార్థములిచ్చి పోషింతురో వారిని కొనియాడుదము-

౩ సత్యమైన ఆలోచనము- సత్యము

౪ మాటలాడుట-సత్యముగ ప్రవర్తించుట-వీటిని బట్టి పరిశుద్ధుడైన పురుషుని కలసికొనును.

---

౪ రోమహాదిశాస్త్రములో
అనగా బైబిలులో పూర్వభాగములో
మోజెస్ అనెడిదీర్ఘదర్శి
యొరాప్రపుస్తకములో వ్రాసినది.

---

౧ త్వం నిజపితరం మాతరంచ సంమన్యస్వ. తేన తవప్రభుః పరమేశ్వరో యందేశంతుభ్యం దాస్యతి, తస్మిన్దేశేతవదీర్ఘకాలమ్ ఆయుర్భవిష్యతి- నరహత్యాం మాకార్షీః- పరదారాన్ మాగచ్ఛ- చౌర్యం మాకార్షీః-స్వస్యగమీపవాసినోజాయాం వా దాసీం వా దాస్యాంవా గవీం వా గర్దభేవా కస్మింశ్చిద్వస్తుని లోభం మాకార్షీః-

బైబిలులో ఉత్తరభాగము
క్రీస్తువారి శిష్యులగు మాథ్యూఅను నాయన
క్రీస్తువారు చెప్పినసంగతులు వ్రాసినది-

౧ యూయం స్వశత్రూన్ ప్రతి ప్రేమ
కురుత- యేయుష్మాన్ శపన్తి, తానాశిషం
వదత- యేయుష్మాన్ ద్వేషంతి తేషాంహిత
మాచరత- యేయుష్మా నపవదన్త్యుపద్రవన్తి
చ తేషాంకృతే ప్రార్థనాం కురుత-

౨ అతస్త్వయా స్వకీయోపహారే య
జ్ఞవేదిమానీతే, తవభ్రాతుర్మనసి తద్విరు
ద్ధా కథావిద్యతఇతి తత్రచేత్ స్మరసి, త
ర్హితత్ర స్వకీయోపహారంయజ్ఞవేద్యాస్సన్
మ్ముఖేవిహాయ యాహి- ప్రథమం స్వభ్రా
త్రా సంమిలితో భవ- తతః పరమాగత్య
స్వకీయోపహారం నివేదయ-
3 యః కశ్చిత్ తవ దక్షిణకపోలే చ

పేటాఘాతం కరోతి, తంప్రత్యేవ్యతరం క
పోలమపి వ్యాఘోటయ.

౫ మహమ్మదీయ శాస్త్రమైన
ఖురానులో చెప్పఁబడ్డది.

న్యాయమునకును ధర్మమునకును ఒకరి
కొకరు సహాయముగ నుండుఁడి. మఱియు
ను అన్యాయమునకును ఇంక అసూయకు
ను ఒకరి కొకర్కు తోడుపడవలదు.

మనము ఈశ్వరుని గుఱించి మిక్కిలి ప్ర
పన్నులమై ప్రాణివ్యవహారమును అనుస
రించి నడవవలసినదే కదా.

కొందఱు యోగులుగూడ ఇంద్రియవశ్య
త వల్లనేకదా భగవద్ధ్యాన పరాయణతక
లిగి మార్గముయొక్క అంతమును అనఁగా
విష్ణుపరమపదమును పొందుచున్నారు.

మనుః

విజ్ఞాన సారథి ర్యస్తు

మనః ప్రగ్రహవా న్నరః।
సోఽధ్వనః పారమాప్నోతి
తద్విష్ణోః పరమం పదమ్॥

యః నరః= ఏ నరుఁడు, విజ్ఞానసారథిః= విజ్ఞానమే సారథిగాఁ గలవాఁడో, మనః ప్రగ్రహవాన్= మనస్సే పగ్గములుగాఁ గల వాఁడో, సః= వాఁడు, అధ్వనః= మార్గము యొక్క, పారమ్= అంతమును, ఆప్నోతి= పొందుచున్నాఁడు- తత్= అదియె, విష్ణోః= విష్ణువుయొక్క, పరమమ్= ఉత్కృష్టమైన, పదమ్= స్థానము-

---

ఇంక అతనియందు భయభక్తులతోఁ గూడి నడవవలసినదిగదా·· భక్తిలోనే ప్రేమయును కృతజ్ఞతయును గూడ చేరియున్నవి.

బృహన్నారదీయపురాణము.

విష్ణో ర్భక్తిః పరా నౄణాం

సర్వపాప ప్రణాశనీ।
భక్తిమద్భిః కృతంకర్మ
సఫలం స్యాన్మహీపతే।

హే మహీపతే=ఓ రాజా, నృణామ్=న
రులకు, విష్ణోః= అంతటవ్యాపించియున్న
భగవంతునియొక్క, సర్వపాప ప్రణాశ
నీ=సమస్త పాపంబులను నశింపఁజేయు,
భక్తిః = భక్తి, పరా= శ్రేష్ఠమైనది-
భక్తిమద్భిః= భక్తిగలవారలచే, కృతమ్=
చేయఁబడిన, కర్మ=పని, సఫలమ్=ఫలవంత
మైనది, స్యాత్= అగును.

పునశ్చ.

యేఽభినన్దన్తి నామాని
హరేశ్శ్రుత్వాఽతిహర్షితాః।
రోమాంచిత శరీరాశ్చ
తేవై భాగవతోత్తమాః

యే= ఎవ్వరు, హరేః= హరియొక్క, నా

మాని- నామములను, శ్రోత్వా- వి‌ని, అ
తిహర్షితాః= మిక్కిలి సంతోషించుచున్న
వారై, రోమాఞ్చితశరీరాః= గగుర్పాటు
తోఁగూడిన దేహములుకలవారై, అభినన్ద
న్తి- ఆనందించుచున్నారో, తేవై= వార
లే, భాగవతోత్తమాః- భాగవతశ్రేష్ఠులు.

ఈ పృథివిలో నొకరాజు శాసించునని
భయముండి యుక్తముగ పనులు చేయుచుం
డఁగా, సర్వశాసకుఁడైనఅతనియందు భయ
ము మనకు లేకుండ నుంటే నేపనిని మన
ము యుక్తముగా చేయఁగలము?

కనుకనే

మహద్భయం వజ్రముద్యతమ్, అని చె
ప్పఁబడి యున్నది.

అతని ప్రియకార్యములు చేయుచును
న్నప్పటికిని అతనియందు భయభక్తులు క

లెగియున్నప్పటికిని అతని అర్చనయును అతని
ధ్యానమును చేయుట మనకు ముఖ్యము గదా-
అందువల్ల మనము భగవంతునియందు
సదా నిష్ఠ కలవారమై యుండుటయే కా
క అతని ప్రియకార్యములు చేయుటకు మ
ఱియింత ప్రోత్సాహము కలుగుచున్నది.
మఱియును మన శక్త్యనుసారముగ చే
సెడి అర్చనయును ధ్యానమును అతనిచే నంగీ
కరింపఁబడుచున్నవని కూడ చెప్పఁబడ్డది గదా-

గీతలు-

పత్రం పుష్పం ఫలం తోయం
యో మే భక్త్యా ప్రయచ్ఛతి।
తదహం భక్త్యుపహృత
మశ్నామి ప్రయతాత్మనః॥

యః = ఎవ్వఁడు, భక్త్యా = భక్తితోడను, ప
త్రం పుష్పం ఫలం తోయం మే ప్రయచ్ఛ
తి = ఆకును పూవును పండును నీటి

నిని నాకు ఇచ్చుచున్నాఁడో, (తస్య ప్ర)యతా
త్మనః= ఆ పరిశుద్ధమైన మనస్సు కలవా
ని యొక్క, భక్త్యుపహృతం తత్ అహమ్
అశ్నామి=భక్తిచేత సమర్పింపఁబడిన దాని
ని నేను అనుభవింపుచున్నాను-

పునశ్చ

అనన్యాశ్చిన్తయన్తో మాం
యే జనాః పర్యుపాసతే।
తేషాం నిత్యాభియుక్తానాం
యోగక్షేమం వహామ్యహమ్॥

అనన్యాః మామ్ చిన్తయన్తః యే జనాః పర్యుపాసతే= అనన్యులై నన్ను చింతింపుచున్న ప్రజలు ఉపాసింపుచున్నారో, నిత్యాభియుక్తానాం తేషాం యోగక్షేమమ్= నిత్యాభియుక్తులగు వారియొక్క యోగక్షేమములను, అహం వహామి= నేను వహింపుచున్నాను.

10049